

2లో

## మాజీ ఎమ్మెల్యే డేవిడ్ రాజుకి నివాళి అర్పించిన మంత్రి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 27 మంగళవారం సంపుటి : 28 సంచిక : 204

# వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసిన ఘనుడు జగన్

### - అందుకే తాజా ఎన్నికల్లో చిత్తుగా ఓడించారు
### - బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లంకా దినకర్



అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగస్టు 26): రాష్ట్రంలో అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మోసగించిన వైఎస్ఆర్సిపి ఇటీవల జరిగిన ఎన్నికలలో చిత్తుగా ఓడిపోయిందని, వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే వైసీపీ ఖాతాలో వేసుకునేందుకు జాతికి అంకితం చేసిన ఘనుడు జగన్ అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లంకా దినకర్ అన్నారు.సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వైసీపీ ప్రభుత్వంలో జరగని పనులను ఎన్డీఏ కూటమి పనులు చేసినిరూపిస్తుందని ఆయన అన్నారు. పశ్చిమ ప్రాంతంలో మార్కాపురాన్ని జిల్లా చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు విషయాన్ని వివరిస్తామని తెలిపారు. అలాగే మెడికల్ కాలేజీని పూర్తిచేసే విధంగా కేంద్రం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పనులు పూర్తయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు. కేంద్రం పశ్చిమప్రాంతాన్ని వెనుకబడిన ప్రాంతంగా గుర్తించిన విషయం విదితమేనని, గతంలో ఈ ప్రాంత వాసులందరూ బ్రతుకు తెరువుకు వలస వెళ్లే వారని, అలాకాకుండా ఈ ప్రాంతానికి వలస వచ్చే విధంగా అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు శిరసనగండ్ల శ్రీనివాసులు, డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, శాసనాల సరోజిని, యం. చిన్నయ్య,జివి రెడ్డి, రమణా రావు, ఆంజనేయులు, రామకృష్ణ లతో పాటు నియోజకవర్గం లోని బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 26): పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిది .గా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. 2లో

## సమాజంలో కులాల అంతరాలను తొలగించేందుకు కలిసి పనిచేద్దాం





### - సామాజిక సమరసత వేధిక జాతీయ కన్వీనర్ శ్యాం ప్రసాద్

అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగస్టు 26): సమాజంలో చేసే వృత్తిని బట్టి ఏర్పడిన కులాల ను అందరూ గౌరవించాలని, కులాల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు మనమంతా పనిచేయాలని సామాజిక సమరసత వేదిక జాతీయ కన్వీనర్ శ్యాంప్రసాద్ కోరారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని బృందావన్ అపార్ట్మెంట్స్ సమావేశ మందిరంలో ఆయన వివిధ కుల పెద్దలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఇంటి వరకే కులం గురించి మాట్లాడుకోవాలని, సమాజంలో అందరం సమానం అనే భావన పెంపొందించుకోవాలని తెలిపారు. సమాజంలో జరుగుతున్న పలు పరిణామాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు.చాతుర్వర్ణ వ్యవస్థ ఎందుకు పుట్టింది? ఆ తర్వాత ఎలా రూపాంతరం చెందింది? ప్రస్తుతం సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతల గురించి ఆయన వివరించారు. ఆలయాల్లో అన్ని వర్గాల వారికి 2లో

## మాజీ ఎమ్మెల్యే డేవిడ్ రాజుకి నివాళి అర్పించిన మంత్రి

మొదటి పేజి తరువాయి



అగ్ని న్యూస్,ఒంగోలు (ఆగస్టు 26): ఒంగోలు లోని క్లౌపేటలో యర్రగొండపాలెం మాజీ శాసనసభ్యులు పాలపర్తి డేవిడ్ రాజు స్వగృహంలో వారి పార్థివ దేహానికి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి, ఇన్చార్జి ల తో పాటు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ నాయకులు పలువురు నివాళి అర్పించారు.

## సమాజంలో కులాల అంతరాలను తొలగించేందుకు కలిసి పనిచేద్దాం

మొదటి పేజి తరువాయి

ప్రవేశం ఉండేలా మనలాంటి వారు చొరవ తీసుకోవాలన్నారు. హిందూ సమాజం లో కులాల మధ్య అంతరం తగ్గిపోతే మతం మార్పిడి కూడా క్రమంగా తగ్గిపోతుం దని వ్యాఖ్యానించారు.అన్య మతస్తులు బలమైన స్థితికి వస్తే, మనం ఏ పని చేయలే ము అని ఈ సందర్భంగా ఆయన పలు ఉదాహరణలు వివరించారు. ప్రతి కుల పె ద్ద తమ కులం లోని పేదలను గుర్తించి వారికి ఆర్థికంగా, విద్య పరంగా, సామాజి క పరంగా సహకారం అందించాలని సూచించారు. అలా కులాలను సంఘటితం చేసుకోవడం, బలవర్ధకం చేసుకోవడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపు పొంద వచ్చు అని పేర్కొన్నారు. సామాజిక సమరసత వేధిక నెల్లూరు విభాగ్ ప్రముఖ్ వే ముల సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో 12 కులాల నుంచి 40 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గోన్న ఎమ్మెల్యే ముత్తుముల

ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే కు ఆలయ కమిటీ సభ్యులు పూలమాల శాలువాలతో ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీ పీ ముఖ్య నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గోన్నారు.

## డేవిడ్ రాజు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వైకాపా జిల్లా అధ్యక్షుడు జంకే



అగ్ని న్యూస్,ఒంగోలు (ఆగస్టు 26): మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మాజీ శాసనస భ్యులు డేవిడ్ రాజు పార్థివ దేహానికి ఏపీఐఐసీ మాజీ చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎ స్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి నివాళి అర్పించారు. ఒంగోలు లో డేవిడ్ రాజు మృతదేహాన్ని సందర్శించి నివాళుల ర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వా రి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## గుండెపోటుతో ప్రధానోపాధ్యాయులు మృతి

### - సంతాపం తెలిపిన వై.పాలెం తెదేపా ఇన్చార్జి

అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఆగస్టు 26): మండలంలోని బి. చెర్లోపల్లి స్కూల్ ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ శౌరి బాబు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు.మృతికి చింతిస్తూ మార్కాపురం పట్టణంలోని ప్రధానోపాధ్యాయుల స్వగృహం లో వారి కుటుంబ సభ్యులను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దారవీడు మండల ఎంఈఓ, ఉపాధ్యాయులు మండల టీడీ పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో గోపూజ




అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 26): శ్రీ కృష్ణాష్టమి సందర్భముగా వెంకటేశ్వర స్వామి మందిరము నందు, స్వామి వారికి, గోమాతలకు వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమములు నిర్వహించారు. ఆకుకూరలు, కూరగా యలు, పండ్లు, బెల్లం సమర్పించి, గో గ్రాసం నిమిత్తం కమిటీ వారికి 500 రూపాయలు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్ చినమనగౌండ శివకుమార్, ట్రెజరర్ లింగం పూర్ణచంద్రరావు, రీజియన్ చైర్ పర్సన్ పో లేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగిశెట్టి కిరణ్ కుమార్,క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షు లు వెలుగూరి వెంకటేశ్వర్లు, దేవస్థానం కమిటీ అధ్యక్షులు చెక్కా మాలకొండ నరసింహారావు,చెన్నయ్య లు పాల్గొన్నారు .

## ఎంపీ మాగుంట బృందం తర్లుపాడు రాక



అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగస్టు 26): మండల కేంద్రమైన తర్లుపాడు లో గల రైల్వే స్టేషన్ కి ఎంపి మాగుంట శ్రీనివా సరెడ్డి బృందం సాగర్ రెడ్డి,కృష్ణారెడ్డి వచ్చి తర్లుపాడు రైల్వేస్టేషన్ లో గల పలు సమస్యలను తెలుసు కున్నారు.మాగుం ట బృందం దృష్టికి తర్లుపాడు పాత్రికేయులు శ్రీధర సుమంత్,కొంగని శ్రీనివాసులు తర్లుపాడు లో కరోనా కు ముందు ఆగే రైళ్లు ఇప్పుడు ఆగడం లేదని అ రైళ్లను ఆగేలా చేయాలనీ కోరారు.అంతే కాకుండా తర్లుపాడు రైల్వే గేట్ తో ప్రజ లు ఇబ్బంది పడుతున్నారని మార్కాపురం వెళ్లే ప్రజలు రాకపోకలకు ఇంటల తరబడి నిలబడవలసి వస్తుందని తెలిపా రు. మాగుంట బృందం ఎంపీ మాఇుంట శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి రైళ్లు ఆగేలా చేస్తామని రైల్వే గేట్ సమస్యను కూడా ఎంపీ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## వి హెచ్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఆగస్టు 26): వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, వి హెచ్ పి ఎస్ కోర్ కమిటీ చైర్మన్ యల్.గోపాల్ రావు, కోర్ కమిటీ కో కన్వీనర్లు అందె రాంబాబు, జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్య వంశీ,జాతీయ ప్రధాన కార్యదర్శి ఆనాల. సురేష్ రాష్ట్ర అధ్యక్షులు అన్నం. చిన్న సుబ్బయ్య యాదవ్, మిగతా జాతీయ, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ నెల 28 వ తేదీ బుధవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి 18 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్నీ వార్డు , గ్రామ నమండల, నియోజకవర్గ కేంద్రాలలో వి హెచ్ పి ఎస్ జెండావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి, వికలాంగుల హక్కుల పోరాట సమితి సాధించిన విజయాలను ప్రతి ఒక్కరికి తెలియజెప్పాలని జిల్లాలో జాతీయ, రాష్ట్ర, జిల్లా, నగర, పట్టణ ,నియోజకవర్గ, మండల,గ్రామ, వార్డులలో వున్న అన్నీ స్థాయిల నాయకులు సహకరించి ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని,ప్రతి ఒక్కరిని సవినయముగా కోరుకుంటూ ప్రకాశం జిల్లా కమిటీ పక్షాన హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగుమ్మా రాజయ్య కోరారు.

## శ్రీ సాయి బాలాజీ స్కూల్ లో ఇంట్రా మ్యూరల్ గేమ్స్



అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 26): శ్రీ సాయి బాలాజీ పాఠశాలలో సోమవారం గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ను మార్కాపురం సిఐ ఆవుల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. స్పోర్ట్స్, గేమ్స్ అనేవి విద్యార్థి దశలో చాలా అవసరమని క్రమశిక్షణ కూడా అవసరమని వివరించి కాగడా రిలే చేసి పావురాన్ని ఎగరవేసి గేమ్స్ ను ప్రారంభించారు. అనంతరం క్రికెట్, కబడ్డీ, క్యారమ్స్, ఖో ఖో ఆడించారు. ఈ ఆటలను ఈనెల 28వ తేదీ వరకు నిర్వహించి 29వ తేదీన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేయడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ మస్తాన్ వలి పాఠశాల డైరెక్టర్ ప్రకాష్ రావు తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు





అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగస్టు 26): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల బస్టాండ్ సెంటర్లో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావు పర్యవేక్షణలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి రమణాచార్యులు, కారంపూడి సాయి మోహన్ చే ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఉభయ దాతలు పెసల జనార్దన్ రావు వీరి ధర్మపత్ని గీత కుమారి లు వ్యవహరించారు. అనంతరం సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. పిన్నిక అశోక్ ఉట్టి కొట్టారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామ మాడ విధుల్లో శ్రీ మువ్వగోపాలుని ఉత్సవ మూర్తులతో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కాళంగి శ్రీనివాసులు, కశెట్టి జగన్ బాబు, ఈర్ల వెంకటయ్య, కుందురు చిన్న కాశిరెడ్డి, దోగిపర్తి మల్లిఖార్జున, గోసు ఆదినారాయణ, కొలగట్ల కృష్ణారెడ్డి, గోసు వెంకటేశ్వర్లు, జవ్వాజి వెంకటేశ్వర్లు, కొలగట్ల నారాయణ రెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, బేడుదూరి పుల్లయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీబజార్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్టు 26): గాంధీ బజార్ 43వ అంగన్వాడి కేంద్రంలో కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులకు కృష్ణ గోపిక వేషంతో ఉట్టి కొట్టే కార్యక్రమం అంగన్వాడి కార్యకర్త పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్నారులతో పాటు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నూతన ఎస్ఐ ని కలిసిన మానవ హక్కుల సంఘం నాయకులు




అగ్నిన్యూస్,పొదిలి(ఆగస్టు26): ఇటీవల పొదిలి నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన వి.వేమన ను మానవ హక్కుల సంఘం, అవినీతి నిరోధక సంఘం సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మానవ హక్కుల సంఘం, అవినీతి నిరోధక సంఘం మార్కాపురం నియోజకవర్గం చైర్మన్ గౌడిపేరు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పొదిలి మండల మహిళా విభాగం సభ్యురాలు ఎర్రంపల్లి కిరణ్మయి,టీమ్ సభ్యులు నేలపాటి బాలస్వామి, సముద్రాల మధు కుమార్, మంగళ నవీన్ కుమార్, కోపిల రాజేష్ లు ఎస్ఐ ని కలిశారు. ఈసందర్బంగా చైర్మన్ గౌడిపేరు కిషోర్ కుమార్ మాట్లాడుతూ పొదిలిలో ప్రధానంగా ఉన్న ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డా.నూకసాని





అగ్ని న్యూస్,దర్శి( ఆగస్టు 26): శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా సోమవారం దర్శి నియోజకవర్గం, దర్శి పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డా.నూకసాని బాలాజీ, నియోజకవర్గ ఇన్చార్జి డా.గొట్టిపాటి లక్ష్మీ, డా. కడియాల లలిత్ సాగర్, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు లు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా ఆలయం వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, బేల్ల శ్రీనివాసులు, పరిటాల సురేష్, పలువురు టీడీపీ ముఖ్య నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గోన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిచిన దయాకర్ రెడ్డి




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఆగస్టు 26): బీజేపీ జోనల్ ఇంఛార్జి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సిరసనగండ్ల శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు పి వి శివా రెడ్డి అధ్యక్షతన బిజెపి సభ్యత్వ నమోదు సమావేశ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశం లో ముఖ్యంగా సభ్యత్వ నమోదు ఎక్కువగా చేయాలని సూచించారు. ఈ సభ్యత్వ నమోదు లో జిల్లా లో వివిధ బాధ్యతలు గల నాయకులు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జిపివి కృష్ణారావు,గిద్దలూరు అసెంబ్లీ కన్వీనర్ బ్రహ్మేశ్వర ప్రసాద్ ,జిల్లా అధికార ప్రతినిధిడాక్టర్ జె వి నారాయణ, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపి సెట్టి ఉదయ్ శంకర్ , కొ కన్వీనర్ గుమ్మా రాముడు,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,సీనియర్ నాయకులు రా చర్ల కాసులు,నియోజక వర్గ ఏస్ సి మోర్చ ఇంఛార్జి బండారు జయ ప్రసాద్, జి వి రమణ రావు లు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి పురస్కరించుకొని గోమాత పూజ లో పాల్గొన్న సీఐ, బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 26): స్థానిక మార్కెట్ యార్డ్ లో ఉన్న గోమాతలను బిజెపి నాయకులు పూజించి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా అర్బన్ సి ఐ కె సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి, ప్రముఖ దిన పత్రిక పాత్రికేయులు సూరేకృష్ణా రావు,జిల్లా ఒ బి సి ప్రధాన కార్యదర్శి బాధుళ్ళ,పట్టణ ఒ బి సి మోర్చ సభ్యులు కె నర్సింహులు, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు ఏం వి రమణ నాయకులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వేలంపాటలో స్వామి వారి ప్రసాదం కైవసం చేసుకున్నా బోనేని వేంకటేశ్వర్లు యాదవ్



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 26): శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు కృష్ణ జన్మాష్టమి సందర్భంగా మొదట స్వామి వారి పూజ అనంతరం వివిధ రకాల ప్రసాదాలు లతో అన్నదానం నిర్వహించారు. స్వామి వారి లడ్డు వేలం పాటలో కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బోనేని వేంకటేశ్వర్లు యాదవ్ వేలం పాటలో పాల్గొని పది వేల రూపాయలకు స్వామి వారి ప్రసాదం లడ్డు కైవసం చేసుకున్నారు. ఉట్టి ఉత్సవం లో యువకులు ఉట్లు ఉత్సాహంగా కొట్టారు. అనంతరం సాయంత్రం స్వామి వారి ఊరేగింపు కార్యక్రమంలో యువకులు యూత్ ఉత్సాహంగా డాన్స్ చేసారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు ఒబిలిబోయిన వెంకటయ్య , కమ్మణేతుల విజయరామరాజు , గోళ్ళ అంకయ్య , మొర్రి పిచ్చయ్య , నంద్యాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు





అగ్ని న్యూస్,కంభం (ఆగస్టు 26): శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అభిషేకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు (కోలాటం ),ఉట్టికొట్టడం,స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు.



## డ్రైవర్లు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి



### - ఎస్సై వెలగా మహేష్

అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (ఆగస్టు 26): మండల కేంద్రమైన దోర్నాల పోలీస్ స్టేషన్ నందు ఆటో డ్రైవర్లు మరియు కార్ డ్రైవర్లకు స్థానిక ఎస్సై వెలగా మహేష్ సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డ్రైవర్లతో మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవరు బాధ్యతా యుతంగా పనిచేయాలని అదేవిధంగా యూనిఫామ్ ను తప్పనిసరిగా ధరించాలని, తమ యొక్క వాహనాలకు ఇన్సూరెన్స్ సంబంధిత పేపర్లన్నీ సరిగా ఉండాలని సూచించారు. ఆ విధంగా లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు తమ యొక్క వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న ఎడల చర్యలు తీసుకోబడునని తెలిపారు. ప్రతి ఒక్క డ్రైవర్ విధిగా తమ యొక్క కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని బాధ్యతలు నిర్వహించాలని కనుక అభద్రత చర్యలు జరిగిన ఎడలవారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వారిని హెచ్చరించారు.ఈ కౌన్సిలింగ్ నందు స్థానిక ఆటో డ్రైవర్లు కార్ డ్రైవర్లు లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## హిందూ సమాజంలో కులాల పాత్ర అమోఘం



### - సామాజిక సమరసత వేధిక జాతీయ కన్వీనర్ శ్యాంప్రసాద్

అగ్ని న్యూస్, దోర్నాల (ఆగస్టు 26): హిందూ సమాజంలో కులాల పాత్ర అమోఘం అని సామాజిక సమరసత వేధిక జాతీయ కన్వీనర్ శ్యాంప్రసాద్ వ్యాఖ్యానించారు. సోమవారం ఉదయం స్థానిక శివసదనం లో వివిధ కులాల పెద్దల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆరెస్సెస్ ఖండ కార్యవాహ్ కిషోర్ రెడ్డి అధ్యక్షత వహించారు. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి కులం గొప్పదే అని,ఏ కులము ఎక్కువ కాదు,ఏ కులము తక్కువ కాదు అని స్పష్టం చేశారు. మన కులం మనకు గొప్ప అని మన ఇంట్లో అనుకోవాలి, సమాజంలో అన్ని కులాలు సమానం అని భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరెస్సెస్ సంపర్క ప్రముఖ్ కాళంరాజు రామకృష్ణ, ఐదు గ్రామాల నుంచి వివిధ కులాల వారు 18 మంది హాజరయ్యారు.



# మాజీ ఎమ్మెల్యే జంకె కు మోక్షానికి అర్హత కులమా? గుణమా? పుస్తకం అందచేత







అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగస్టు 26) :మాజీ ఏపీఐఐసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, వైకాపా జిల్లా అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డి కి, 5 వార్డు కౌన్సిలర్ మంగమూరి శ్రీనివాసరావు కి, మోక్షానికి అర్హత కులమా గుణమా అనే పుస్తకాన్ని సామాజిక స మరసత వేధిక ప్రతినిధులు అందచేశారు. ఈ సందర్భంగా సమరసత వేధిక జాతీ య కన్వీనర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సమాజంలో తోటి కులస్తుల అభివృద్ధి కి పాటు పడాలని కోరారు. కార్యక్రమంలో నెల్లూరు విభాగ్ ప్రముఖ్ వేముల సుబ్బారావు, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు లు పాల్గొన్నారు .

# మార్కాపురం సబ్ కలెక్టర్ గా సహదిత్ వెంకట్ త్రివినాగ్



అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 26): మార్కాపురం సబ్ కలెక్టర్ గా సహదిత్ వెంకట త్రివినాగ్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు మార్కాపురం సబ్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన రాహుల్ మీనా కాకినాడ జాయింట్ కలెక్టర్ గా బదిలీపై వెల్లారు. త్రివినాగ్ ను మార్కాపురం సబ్ కలెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ( పధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. విజయ నగరం ట్రైనీ కలెక్టర్ గా ఇప్పటివరకు ఆయన శిక్షణ పొందారు. హైదరాబాద్ ఐఐటీ లో 2020లో బీటెక్ పూర్తి చేసి 2022 సివిల్ సర్వీసెస్ అధికారిగా నియమితుల య్యారు.



# నేరాల నియంత్రణకు ప్రజా సహకారం అవసరం



## - సీఐ ఆవుల వెంకటేశ్వర్లు

అగ్ని న్యూస్, మార్కాపురం: నేరాల నియంత్రణకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు ప్రజా సహకారం అవసరం అని సీఐ ఆవుల వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. సోమవారం మండల స్థాయి రాజకీయ నాయకులతో మాట్లాడి ట్రాఫిక్ సమస్య, నేరాలు, అక్రమ కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సైదు బాబు,రూరల్ ఎస్సై పి.అంకమ్మరావు, ట్రైనీ ఎస్సై రాజమోహనరావు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ లో కృష్ణ అష్టమి వేడుకలు నిర్వహించిన ఏబీవీపీ



అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగస్టు 26): పట్టణంలోని బీసీ హాస్టల్ లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమం లో పాల్గొన్నారు. ఏబీవీపీ పట్టణ కార్యదర్శి పవన్ నేతృత్వంలో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో వార్డెన్, పలువురు ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)